SET - I X-01T(A)

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - I

## సమాధాన సరళి

## పార్ట్ - ఎ & బి

తరగతి : 10 మార్కులు : 40

మార్కులు : 30 **పార్ట్ - ఎ**

**I అవగాహన - ప్రతిస్పందన :**

**1. ప్రతిపదార్థం** 4

| | | |
|---|---|---|
| తనచూపు | = | తనయొక్క దృష్టి (హనుమంతుని దృష్టి) |
| అంబుధి మీదన్ + చాచి | = | సముద్రము మీద ప్రసరింపజేసి |
| శ్రవణద్వంద్వంబు | = | రెండు చెవులను |
| రిక్కించి | = | శ్రద్ధతో నిలిపి |
| వంచిన | = | వంగినటువంటి |
| చంచత్ | = | కదులుచున్న |
| భుజముల్ | = | భుజములను (చేతులను) |
| సముత్ | = | ఉన్నతమైన |
| కట | = | వలయమువంటి |
| కటీసీమంబులన్ | = | నడుమువలయమునకు రెండువైపులా |
| పూన్చి | = | నిలిపి |
| తోక | = | తోకను |
| నభోవీధికిన్ | = | ఆకాశమంత ఎత్తుకు |
| పెంచి | = | పెరుగునట్లు చేసి |
| అంఘ్రులు | = | పాదాలు |
| ఇఱియన్ + కాన్ | = | దగ్గరగునట్లుగా |
| పెట్టి | = | ఉంచి |
| బిట్టు + ఊది | = | గట్టిగా ఊపిరి విడిచి |
| గ్రక్కునన్ | = | వేగంగా |

| | | |
|---|---|---|
| ఆ+కొండ | = | ఆమహేంద్రగిరి పర్వతమును |
| అడంగన్ | = | అణగునట్లుగా |
| త్రొక్కి | = | దిగత్రొక్కి |
| పయికిన్ | = | ఆకాశంలోనికి |
| కుప్పించి | = | గెంతి |
| లంఘించుచోన్ | = | దుముకుతున్నప్పుడు (తరువాతి పద్యంతో అన్వయం) |
| | | (లేదా) |
| భాస్కరా! | = | ఓ సూర్యభగవానుడా! |
| ఒడ్లు | = | ఇతరులు |
| తనకు | = | తనకు |
| ఒండు | = | ఒకానొకడు |
| అపకారము | = | కీడును |
| చేయునప్పుడు | = | తలపెట్టినప్పుడుకూడా |
| ఉరుగుణవంతుడు | = | మంచి గుణాలుకలవాడు |
| పరహితమే | = | ఇతరులకు మంచినే |
| ఒనర్చున్ | = | చేయును |
| ఒకపట్టునన్ | = | ఒక్కసారికూడా |
| ఐనను | = | తనకు సాధ్యమైనా |
| కీడున్ | = | చెడును |
| చేయగాన్ | = | చేయుటకు |
| ఎఱుగడు | = | ఇష్టపడడు |
| నిక్కమే కదా! | = | సహజమే కదా! |
| అది | = | ఆ విషయము |
| ఎట్లు + అనన్ | = | ఎలాగంటే |
| కవ్వమున్ | = | కవ్వమును |
| పట్టి | = | చేబూని |
| ఎంతయున్ | = | ఎంతగానో |
| తరువగన్ | = | చిలుకుటకు |

| | | |
|---|---|---|
| చొచ్చినన్ | = | పూనినా |
| పెరుగు | = | పెరుగు |
| తాలిమిన్ | = | ఓర్పుతో |
| వెన్న | = | వెన్నను |
| ఈయదే | = | ఇవ్వదా (ఇస్తుంది కదా!) |

2. అనలజ్యోతుల నీపతివ్రతలబాపాచారులైడాయుభూ
జనులెల్లన్ నిజసంపదల్‌దొఱగి యస్తధ్వస్తులైపోరె? వి
త్తనమే నిల్చునె? మున్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన మో
జననీ! హైందవభూమి నీపగిది దుశ్చారిత్రముల్ సాగునే!

**భావం:** ఓ తల్లీ! అగ్నిజ్వాలలవంటి పతివ్రతలపట్ల అమర్యాదగా ప్రవర్తించి అపచారం చేసేవారు తమ సంపదలు కోల్పోయి నాశనమైపోరా? అసలు వారి వంశమే నిలుస్తుందా? పులస్త్యబ్రహ్మసంతానమైన రావణాసురుని పతనం గురించి మనకు తెలియదా? భారత భూమిపై ఇటువంటి దుర్మార్గాలు కొనసాగుతాయా? సాగవు.

(లేదా)

పట్టుగ నీశ్వరుండు తనపాలిట నుండి పుడిచ్చినంతలో
దిట్టక దీనదేహులను తేటగలాలనజేసి యున్నమున్
బెట్టు వివేకి మానసము బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిబొందు దరిగొండ నృసింహ! దయాపయోనిధీ!

**భావం:** దయాసముద్రుడవైన నృసింహదేవా! వివేకి అయినవాడు తనకు భగవంతుడు ప్రసాదించిన దానిలో అనాథలను, నిరుపేదలను దండించకుండా ప్రేమతో, లాలిస్తూ అన్నంపెడతాడు. అటువంటి మంచి హృదయం కలిగిన వాడిని సంపదలకు ఆధిదేవత అయిన లక్ష్మి గుట్టు చప్పుడు కాకుండా వచ్చివరిస్తుంది. పేదలకు చేసే అన్నదానానికి ఇంత విలువ ఉంటుందని భావం.

3. మొదటి శతాబ్దంలో నాగజాతిని నాగబు అనే పదంతో పిలిచేవారు.
4. అమరావతి సమీపంలో కృష్ణానది ప్రవహిస్తుంది.
5. ఇండికా గ్రంధంలో ఆంధ్రసామ్రాజ్యం గురించి పేర్కొన్నారు.

6. బౌద్ధస్తూపం ఎక్కడుంది?

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును)

## II వ్యక్తీకరణ -సృజనాత్మకత :

7. గడియారం వేంకట శేష శాస్త్రిగారు నెమళ్ళదిన్నెలో జన్మించారు.

ఆయన తల్లిదండ్రులు నర్సమాంబు రామయ్యలు

కవితావతంస, కవిసింహ, అవధానపంచానన ఆయన బిరుదులు

కాలము 20వ శతాబ్దము

8. ప్రబంధం అంటే 18 రకాల (అష్టాదశ) వర్ణనలతో ఉంటుంది. పురాణాల నుండి చిన్న కథను తీసుకొని వర్ణనలతో పెంచి ప్రబంధంగా రాస్తారు. కొన్ని కల్పిత కథలతో కూడా ప్రబంధాలు రచించారు.

శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రబంధాలు ఎక్కువగా వచ్చాయి.

9. వివేకహీనుడైన ప్రభువును సేవించుటకంటే వనవాసం ఉత్తమమని కవి భావించాడు. ఎందుకంటే వివేకహీనుడైన ప్రభువును సేవిస్తే గౌరవం పోతుంది. ఆత్మాభిమానం దెబ్బతింటుంది. మన తెలివికి సరిపడ గుర్తింపు ఉండదు.

10. ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మననేస్తాలు అనే దానితో నేను ఏకీభవిస్తాను. ఎందుకంటే, ఒక మంచి పుస్తకం పదిమంది స్నేహితులతో సమానమని పెద్దలు చెప్పారు. పుస్తకపఠనం వల్ల జ్ఞానం పెరుగుతుంది. అనేక కొత్తవిషయాలు తెలుస్తాయి.

11. వెన్నెల పాల సముద్రంలా విజృంభించింది

చంద్రుడు పాలసముద్రంలో ఆదిశేషువులా ఉన్నాడు. వెన్నలలో కలువలు విచ్చుకున్నాయి. చంద్రకాంత శిలలు కరిగాయి చకోర పక్షుల రెక్కలకు బలం పెరిగింది. కలువపూల అందం పెరిగింది. అందమైన స్త్రీల చిరునవ్వుల సొగసులు పెరిగాయి. ఈ విధంగా అంతకంతకూ అధికమై వెన్నెల అన్ని దిశలను ముంచెత్తింది. రాత్రి అనే ఆలోచన రానివ్వలేదు. చీకటి అనే పేరును విననియ్యలేదు. కళ్ళకు వెన్నెల అమృతపు జల్లులా వుంది. శరీరానికి మంచి గంధంలా వుంది. మనస్సుకు ఆనంద తరంగంలా వుంది.

**(లేదా)**

మానవ ప్రస్థానంలో కళాకవిత విజ్ఞానం తోడ్పడ్డాయి. మానవుడు తొలిరోజులలోనే చకచక నాలుగు గీతలను గీశాడు బొమ్మలను చిత్రించాడు తప్పటడుగులు మాన తాండవం నేర్చుకున్నాడు. వీటిద్వారా తనలోని కళాత్మకతను ప్రదర్శించాడు. చక్కటి పదాలతో పాటలు

రచించాడు. కవితలల్లాడు, చక్కటి మాటలను నేర్చుకున్నాడు.

వీటిద్వారా తనలోని కవితా తృష్ణను తీర్చుకున్నడు. నిప్పును కనుగొన్నాడు చక్రం కనుగొన్నాడు వ్యవసాయం నేర్చుకున్నాడు. అంతరిక్షానికి వెళ్ళాడు. వీటిద్వారా తన విజ్ఞానంతో అభివృద్ధిని సాధించాడని చెప్పవచ్చు.

12. **చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను రాయండి?**

జ. సామాజిక అభివృద్ధిలో సామాజిక మార్పుల్లో స్త్రీల భాగస్వామ్యాన్ని గురించి ఆలోచించినపుడు వారి ముందుకు ఎన్నో విషయాలు వచ్చాయి. ఇవి పరిశీలించినపుడు వారికి గడచిన శతాబ్దాన్ని స్త్రీల శతాబ్దంగా చెప్పవచ్చు. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలది తిరుగులేని స్థానం. ఈ విషయాలను అధ్యయనం చేయడానికి సంపాదకులు ఎంతో శ్రమపడ్డారు.

విభిన్న రంగాలలో, కీలకమైన స్థానాల్లో పనిచేసిన స్త్రీలవివరాలు, ఫోటోలతో సహా ఒక మంచి పుస్తకం తయారు చేయాలనుకోవడం.

నేటి తరం వాళ్ళకు చరిత్ర నిర్మాతలుగా ఎంతోమంది స్త్రీలు ఉన్నారనే విషయం తెలియజేయాలనే తపన సంపాదకులకు కలగడం.

నాటి స్త్రీలు చేసిన పోరాటాలు, ఉద్యమాలు, రాణించిన రంగాలు ఎన్నో ఉన్నాయి. మొదటిసారి చదువుకున్న స్త్రీలను, వితంతు వివాహాలు చేసుకున్న సాహసస్త్రీలను, స్త్రీ విద్య కోసం ఉద్యమించిన స్త్రీలను, ఉద్యమాలు చేసి జైలుకెళ్ళిన స్త్రీలను, నాటకం, సినిమా, రేడియో వంటి రంగాల్లో మొదటగా వెళ్ళిన స్త్రీలను, మొదటి తరం డాక్టర్లు, సంగీత, నృత్యకళాకారులు, విద్యాధికారులను పరిచేయడం, వంటివి సంపాదకులు తీసుకున్న నిర్ణయం గొప్పదని చెప్పడం.

సంపాదకులు పడిన శ్రమ ఫలితాన్ని ఇచ్చింది. దాంతో చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడం.

**(లేదా)**

**వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న అనుబంధమెలాంటిది? వారి మధ్యనున్న సంబంధాన్ని, అనురాగాన్ని మీ సొంత మాటల్లో రాయండి.**

జ. ఒకసారి వృద్ధుడు రైలు ప్రయాణం చేస్తుండగా ఒక పిల్లవాడు రైలుపెట్టె తుడుస్తూ అడుక్కుంటూ ఉండగా ఆ పిల్లవాడి మనస్తత్వాన్ని పరీక్షించాలని బుద్ధిపుట్టడం అయిదు రూపాయలనోటు జారవిడవడం. పిల్లవాడు ఆ నోటును వృద్ధునికి అప్పజెప్పడం.

వృద్ధుడు పిల్లవాడిని చదివించి వృద్ధిలోకి తీసుకురావాలనుకోవడం. పిల్లవాడు సరేనని వృద్ధుడి వెంట వెళ్ళి విద్యాలయంలో చేరి శ్రద్ధగా చదివి ఉద్యోగం సంపాదించడం, వృద్ధుడు ఆ యువకుడికి పెళ్ళి జరిపించడం.

యువకుడికి వృద్ధుడిపై కృతజ్ఞత చూపించడం. వృద్ధుడు యువకునిపై ప్రేమచూపించడం, యువకుడు తన పుట్టిన రోజున విద్యాలయంలో చేరిన రోజునే భావించడం.

యువకుడు ఎక్కడఉన్నా, వృద్ధుడు ఎక్కడ ఉన్నా యువకుడు తన పుట్టిన రోజున తప్పకుండా వచ్చి వృద్ధుడి పాదాలకు నమస్కరించడం తన ఆనంద భాష్పాలతో ముంచెత్తేవాడు. వృద్ధుడు యువకుని ఆశీర్వదించి తన ఆనందభాష్పాలతో యువకుడి తలను తడిపివేయడం వారి మధ్య ఉన్న అనుబంధం అనిర్వచనీయం.

## పార్ట్ - బి

**III భాషాంశాలు** **(20× ½= 10 మార్కులు)**

13. అంతరిక్షం (సి)
14. రంధ్రము (సి)
15. వెన్నెల చంద్రిక (డి)
16. శిరసు, తల (బి)
17. పున్నామనరకం నుండి రక్షించువాడు (సి)
18. ఉదధి (డి)
19. కార్యము (బి)
20. గీము (సి)
21. కృషి (ఎ)
22. దళము (సి)
23. విసర్గసంధి (ఎ)
24. గుణసంధి (బి)
25. విశేషణపూర్వపద కర్మధారయ సమాసం
26. నలుదెసలు (బి)
27. మత్తేభం (బి)
28. 11 (బి)
29. భ (సి)
30. శ్లేష (ఎ)
31. స్వభావోక్తి (ఎ)
32. ఆతోరణం శత్రువులతో రణానికి కారణమైంది (సి)